


బుధవారం 8 అక్టోబర్ 2025 పేజీలు : 10

## హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



## పి.హెచ్.సిలలో సాధారణ ప్రసవాలు పెంచాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



అడ్డా కుల పి.హెచ్.సి లో సాధారణ ప్రసవాలు పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అడ్డాకుల మండలం లో పర్యటించి పి.హెచ్.సి, తహాశీల్దార్ కార్యాలయం లను తనిఖీ చేశారు. ఎం.పి.డి.ఓ కార్యాలయం లో జడ్.పి.టి.సి., ఎం .పి.టి.సి, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.



## వాల్మీకి చరిత్ర చిరస్మరణీయం

- భూమి ఉన్నంతవరకు రామాయణం
- వాల్మీకి చరిత్ర ఉంటుందని
- మానవాళికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి
- అదనపు కలెక్టర్ పి.అమరేందర్

వాల్మీకి చరిత్ర చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ మాట్లాడుతూ వాల్మీకి చరిత్ర,రామాయణం ఈ ప్రపంచం ఉన్నంత వరకు చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి



స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

# కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో కొమురం భీమ్ 85వ వర్ధంతి కార్యక్రమం



**చిన్నంబావి, మండలం అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో మంగళవారం ఉదయం ప్రార్ధన సమయంలో గిరిజన వీరుడు కొమురం భీమ్ 85వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 1901 అక్టోబర్ 22న జన్మించిన కొమురం భీమ్ ఆదివాసీ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని తెలిపారు. నిజాం పాలనలో ఆదివాసీ ప్రజలపై జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా “జల్ జంగల్ జమిన్” అనే నినాదంతో పోరాడి, ఆదిలాబాద్ ప్రాంతంలోని గిరిజన గ్రామాలను ఏకం చేసి స్వాభిమానం కోసం యుద్ధం చేసిన గొప్ప నాయకుడని గుర్తుచేశారు. ఆయన పోరాటం ద్వారా గిరిజన సమాజంలో చైతన్యం నింపారని, 1940 అక్టోబర్ 7న వీరమరణం పొందినప్పటికీ,



ఆయన ఆశయాలు ఈ రోజుకీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. జోడెఘాట్ మ్యూజియంలో భీమ్ వాడిన ఆయుధాలు, వస్తువులు నేటికీ ఆయన త్యాగాన్ని సాక్ష్యంగా నిలుపుతున్నాయని తెలిపారు. అదే సందర్భంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 1950 అక్టోబర్ 7న మదర్ థెరిసా “మిషనరీస్ ఆఫ్ చారిటీ” సంస్థను స్థాపించి పేదలు, రోగులు, కుష్టురోగుల సేవలో తన జీవితాన్ని అర్పించిందని, ఆమె సేవలను గుర్తించి ప్రభుత్వం నోబెల్ బహుమతితో పాటు భారతరత్న పురస్కారం కూడా ప్రదానం చేసిందని తెలిపారు. ఇలాంటి వ్యక్తులు నూటికో, కోటికో ఒక్కరే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు విద్యార్థులు,వర్కర్స్ నరేష్,ఆంజనేయులు పాల్గొన్నారు. ల

# ఘనంగా రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు..

**దేవరకద్ర అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి జీవితం నిదర్శనమని , మనిషి ఎలా జీవించాలో చెప్పిన మహా కావ్యం.. మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన దివ్య చరిత్ర..రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేళ..ఆ మహనీయుడిని స్మరించుకుందామన్నారు. అనంతరం వాల్మీకి జయంతి సందర్బంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను




ప్రారంభించి, పట్టణ ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, దొబ్బలి ఆంజనేయులు, ఉప్పరి సత్యం, చల్మా రెడ్డి, యుగంధర్ రెడ్డి, సయ్యద్ గౌస్, హస్నోద్దిన్, వాల్మీకి సంఘం నాయకులు హరికృష్ణ, సంతోష్, విష్ణు, శ్రీకాంత్, శ్రీను, శివ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి,మండల అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు, “మానవత్వానికి దారి చూపిన వాల్మీకి మహర్షి రామాయణం వంటి మహాగ్రంథాన్ని రచించి సమాజానికి నీతి, ధర్మం, సత్యం అనే విలువలను బోధించారు. ఆయన బోధనలు యుగాల తరబడి మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్



రెడ్డి, ఉమ్మడి మండలాల ఇన్‌చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, కొప్పునూరు సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేకర్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు కాజా పాషా, మాజీ మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, మాజీ ఎంపీపీ తిరుపతయ్య, అనంత జయగౌడు, గూడెపు శివారెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, రాజారెడ్డి, గంగేశ్వర్ గౌడ్, మల్లికార్జున యాదవ్, ఖాదర్ యాదవ్, పేరుమల ప్రకాష్, మహేశ్వర్ రెడ్డి, తీగలపల్లి వెంకటరెడ్డి, సంపంగి మద్దిలేటి, గడ్డబస్వాపూర్ నారాయణ, వడ్డేమాన్ రామకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలో వాల్మీకి బోధనలను స్మరించుకుంటూ సామాజిక సమతా, మానవతా విలువలతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.

## వి కేర్ కంపెనీ పై ఐటి దాడులు

**-మీడియాను అనుమతించని పోలీసులు**

**-వి కేర్ యజమాన్యుల ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు**




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 07:** 44వ హైవే జాతీయ రహదారి ప్రక్కన ఉన్న వికేర్ సీడ్స్ వ్యవసాయ ప్రైవేట్ ప్రాసెసింగ్ కేంద్రంలో ఐటీ దాడులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండలంలో ఉన్నటువంటి 44వ జాతీయ రహదారి కి సమీపంలో ఉన్న వి కేర్ సీడ్స్ కంపెనీలో మంగళవారం ఐటీ దాడులు రాష్ట్రంలోని పప్పు దినుసులు, హోల్సేల్, వ్యాపారుల ఇళ్లల్లో ఐటీ దాడుల నేపథ్యంలో వి.కేర్ సీడ్స్ కంపెనీలో పప్పు దినుసులపై పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగినట్లుగా ఐటీ అధికారులు సోదాలు మీడియాను అనుమతించని పోలీసులు సంస్థ యజమానులు సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఐటీ శాఖ అధికారులు అక్కడ ఏం జరిగిందో పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం..



**దేవరకద్ర అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారము వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి వద్ద ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయినట్లు వాల్మీకి సంఘం నాయకులు తెలిపారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సంఘం నాయకులు చెప్పారు. ఉచిత వైద్య శిబిరం అనంతరము మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు హరికృష్ణ, రాంబాబు, సంతోష్, జెట్టి నరసింహారెడ్డి, కొండ గోవర్ధన్ రెడ్డి, చంద్రయ్య, ఆంజనేయులు సయ్యద్ ఫారుక్ అలీ, యుగంధర్ రెడ్డి గౌస్ సత్యం సాగర్ శేఖర్ విష్ణుమూర్తి వెంకటేష్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**› స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం**

**› మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కన్యాతాండ కి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పదిమంది బిజెపి యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సమక్షంలో ఆయన నివాసంలో చేరారు. కాంగ్రెస్ కార్యకర్తలకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బిజెపి పార్టీలో చేరిన యువకులకు పార్టీ పట్ల విధేయులుగా ఉండి బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు మంగ్య నాయక్, ధర్మానాయక్ తదితరులు ఉన్నారు

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు...



**మాగనూర్, అక్టోబర్ 07(ప్రజా జ్యోతి)** మాగనూర్ మండల కేంద్రనికి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తన నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాగనూర్ గ్రామానికి చెందిన గారెల అశోక్ గౌడ్ రాధిక దంపతులు, ఐడిసి మారెప్ప గౌడ్, బింగి తాయప్ప, మంగలి గోపాల్,నవీన్ గౌడ్,కెసిఆర్ పై అభిమానంతో బిఆర్ఎస్ పార్టీ లో చేరినట్టు తెలిపారు.ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిజిల్, సాయిబన్నా, పూల రాములు, పల్లె మారెప్ప, సగరం లక్ష్మణ్, వాకిటి రాజు, అడివప్ప, గజపతి, ఏగునూర్ వెంకటేష్, నారాయణ, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై దాడి దేశానికే తలవంపు చర్య

– జిల్లా సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి గోపాల్



**దామరగిద్ద అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై అడ్వకేట్ రాకేష్ కిశోర్ కాలు బూటుతో దాడి చేయడం రాజ్యాంగంపై జరిగిన దాడి అని తీవ్రమైన ఆగ్రహం గవాయికి సంఘీభావంగా దేశమంతా నిలవాలని జిల్లా సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలోని మెన్ రోడ్డు పై సిపియం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ న్యాయమూర్తి పై దాడి దేశానికి తలవంపు చర్య అని అన్నారు. సీజేఐ పై జరిగిన దాడి సనాతన ధర్మం పేరుతో బుద్దిహీనుల చర్య అని సమాజాన్ని ద్వేషం మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. స్వతంత్ర న్యాయవ్యవస్థపై బహిరంగ దాడి జరగడం ఎంత వరకు సమంజసం అన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని దేశంలో న్యాయ వ్యవస్థ దాని స్వతంత్రత వ్యవస్థీకృతమైన దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు. ఇది దేశ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేస్తుందని అన్నారు. దేశంలో "నాథురామ్ మనసు" పదాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. దీనిని సహించలేమని సమాజంలోని అన్ని వర్గాలు ముఖ్యంగా న్యాయ సోదరభావం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇది న్యాయ వ్యవస్థపైనే కాకుండా రాజ్యాంగంపై కూడా జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నిందితుడు తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా ఖండిస్తూ నిరసనలు తెలపాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సనాతన ధర్మం పేరుతో మానవ ధర్మం పేరుతో దాడులు హత్యలు దౌర్జన్యాలు అన్ని వర్గాల ప్రజలపై మేధావులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం పై న్యాయవ్యవస్థపై బీజేపీ ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలలో భాగమే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ సిపియం నాయకులు జోషి రామకృష్ణ షేర్ ఖాన్ బాల్ రాజ్ చిన్న గోపాల్ నర్సిములు శ్రీను వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన లాయర్ ను శిక్షించాలి.

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** గ్రామీణ వ్యవసాయ పేదల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామీణ వ్యవసాయ పేదల సంఘం జిల్లా నాయకులు మహాబూబ్ పాషా ఆధ్వర్యంలో నిన్న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ గారిపై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి యత్నించిన వీరిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులు పట్టుకొని నిరసన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె ఈనాటి కేంద్ర పాలకులు అవలంబిస్తున్న గత విద్వేషాలను ఆసరాగా చే మత విద్వేషాలను ఆసరాగా చేసుకునిసుకుని సుప్రీంకోర్టులని న్యాయవాదిగా పనిచేస్తున్న రాకేష్ కిషోర్ దాడికి యత్నించడం భారత లౌకిక ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడింది అనేది నేటి ఘటన కాబట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి ప్రజాస్వామ్య వాదులు అందరూ కూడా ఈ దాడిని ఖండించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర పాలక ప్రభుత్వం తమ మత విద్వేషాల ప్రచారాన్ని మానుకోవాలని సోదర భావాన్ని మెలిగే విధంగా దేశంలో ప్రచారం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ దాడికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను చట్ట ప్రకారంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ పేదల సంఘం జిల్లా నాయకులు ఎల్ఐసి వెంకటస్వామి కాంగ్రెస్ యూత్ నాయకులు ధర్మేష్ గ్రామీణ వ్యవసాయ పేదల సంఘం గ్రామ నాయకులు పరిగెన్న షాజహాన్, ఎస్ కిషోర్ బోరెలి కృష్ణయ్య రిక్షా హనుమంత్ బోరెల్లి రాముడు అంబేద్కర్ యూత్ నాయకులు పు లగూరి ప్రకాష్, మిద్దె రాముడు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## పాలమూరు యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో

వాల్మీకి జయంతి వేడుకలు.




**కొల్లాపూర్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి.** పిజి సెంటర్ కొల్లాపూర్ పాలమూరు యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో .వాల్మీకి మహర్షి జయంతి వేడుకలునిర్వహించారు. ముఖ్య అతిథిగా పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా మార్క్ పోలోనీయస్ హాజరయ్యారు. వాల్మీకి మహర్షి జయంతి గురించి మాట్లాడుతూ. వాల్మీకి సద్బ్రహ్మణ కుటుంబంలో జన్మించి బోయ కుటుంబంలో జీవనం సాగిస్తు వేట మొదలు పెట్టారు అలా కొంత కాలం తపస్సు చేసిన తర్వాత ఋషులు వారికి మోక్షం ప్రాప్తిస్తుందని రామాయాణం రాయాలని చెప్పారు అదే విధంగా వాల్మీకి మహర్షి లాగా ఆధ్యాత్మిక ఆదర్శంగా తీసుకొని అందురు ఉండాలని సూచించారు విద్యార్థులు బోధనేతర సిబంది అధ్యాపకులు వాల్మీకి మహర్షి గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో. అధ్యాపకులు విద్యార్థులు. సిబంది. తదితరులు పాల్గొన్నారు

## మైనర్ వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 07ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ లోని సాయినగర్ కాలనీలో జరుగుతున్న మైనర్ బాలిక వివాహాన్ని పోలీసులు అడ్డుకున్నారు. సీడబ్ల్యూసీ సభ్యులు అందించిన సమాచారంతో అచ్చంపేట ఎస్సై, షీ టీం బృందాలు వివాహం జరుగుతున్న స్థలానికి చేరుకొని మైనర్ బాలిక వివాహాన్ని అడ్డుకున్నారు. బాల్య వివాహం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించి, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలిక భవిష్యత్తు దృష్ట్యా ఈ వివాహాన్ని అడ్డుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## యువకుడు అదృశ్యం



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన గోవుల శ్రీదేవి మరియు శాంతయ్య దంపతులకు ఇద్దరు సంతానం ఒక కుమారుడు కుమార్తె కుమారుడు నరసింహ వయస్సు 15 సంవత్సరాలు దాదాపు 5 నెలల క్రితం హైదరాబాద్ వెళ్లి పని చేస్తానని చెప్పి తిరిగి ఇంతవరకు ఇంటికి రాలేదని తల్లి గోవుల శ్రీదేవి వీపనగండ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కే రాణి అన్నారు

# చనికావేశంతో భార్య ఆత్మహత్య

భయముతో వెళ్లి రైలు ప్రమాదంలో
మృతి చెందిన భర్త
అనాథలుగా ముగ్గురు పసిగంధులు



**నర్వ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని వారం రోజుల వ్యవధిలోనే చిలికావేశంతో భార్యాభర్తలు మృతి చందగ అనాధలుగా ముగ్గురు పసిగందల పరిస్థితి సంఘటన గ్రామస్తులను కలిచివేసింది, వివరాలు ఇలా ఉన్నాయి నర్వ గ్రామానికి చెందిన కట్ట రాము వయసు 31, గత ఎనిమిదేళ్ల క్రితం మక్తల్ కి గ్రామానికి చెందిన సంధ్య అలియాస్ స్వప్న అమ్మాయితో వివాహం జరిగింది, వీరికి కురుమూర్తి ఏడు, క్రిష్, ఐదు, కీర్తి నాలుగు సంవత్సరాల ముగ్గురు పిల్లలు ఉన్నారు, అయితే ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఈనెల 2న దసరా పండుగ దినమున రాము భార్య లావణ్య 26 ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని మృతి చెందినది, ఈ విషయం తెలుసుకున్న ఈ సంఘటన చూసిన భర్త కట్ట రాము భయాందోళన చెంది మనస్థాపానికి గురై అదే రోజు భయంతో దేవరకద్ర వరకు నడుచుకుంటూ వెళ్లి రైలు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన అతన్ని రైల్వే పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మహబూబ్నగర్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పేపర్ ప్రకటన చేశారు, ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స పొందుతున్న రాముడు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స జరుగుతుండగా ఆదివారం రాత్రి మృతి చెందాడు, కట్ట రామ ప్రస్తుతం నర్వ గ్రామ పంచాయితీలో పరిశుద్ధ కార్మికుడిగా, ఎలక్ట్రిషన్ వర్కర్ గా పని చేస్తుండేవారు, వీరికి ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు, భార్యాభర్తలు ఇద్దరు చనిపోవడంతో పిల్లలు అనాధలు అయ్యారని పలువురు గ్రామస్తులు గంటతని పెట్టారు, మానవత్వం గల మహారాజులు చిన్నారులను ఆర్థిక సహాయంతో ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 20000 రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, కార్మిక సంఘ నాయకులు రామచంద్ర ఆధ్వర్యంలో అందించారు,

# భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సేవలు హర్షణీయం

–జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్



**నాగర్ కర్నూల్: అక్టోబర్ 07 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో భవిష్య భారత్ సంస్థ కీలక పాత్ర పోషించిందని అదనపు కలెక్టర్ పి.అమరేందర్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మొబైల్ ఎక్స్‌రే యంత్రం ద్వారా గ్రామాల వారీగా సదస్సులు నిర్వహించి క్షయ వ్యాధిగ్రస్తులకు అందిదతున్న సేవలు, ప్రతినెల పోషకాహార కిట్ల పంపిణీ, జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో సీబీ – నాట్ యంత్రం ఏర్పాటు అద్భుతమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ముంబై నుండి వచ్చిన ఎస్బీఐ ట్రస్ట్ ప్రతినిధి అశ్లేష మిత్రాకు జ్ఞాపిక,ప్రశంసా పత్రం అందజేసారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ రాజశేఖర్, మిన్హాజ్, రేనయ్య, హనుమాన్, సజ్జత్ అలీ, సాయికుమార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

:జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.



**మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించటంలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల పై సమగ్రమైన అవగాహన కలిగివుండాలని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణపై హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏదేని సందేహాలు ఉంటే శిక్షణా కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారుల విధుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ పార్థసారథి, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, ఇతర ఎన్నికల శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

## ఎం పి యు పి ఎస్ వరిద్యాల పాఠశాలలు ఆకస్మికంగా విజిట్ చేసిన.

మండల విద్యాధికారి పి.ఇమ్మానుయేలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి.** వరిద్యాల పాఠశాలలో ఉన్న విద్యార్థులను వారికి అయిన పాఠలనుండి ప్రశ్నలు అడగడం. సమాదానాలు విద్యార్థులు సరిగా రానికరణంగా చెబుతున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని ఎంఈఓ సూచించాడు. విద్యార్థులకు కనీస సెలబస్ పూర్తి చెయ్యాలని సూచించాడు.రానివిద్యార్థులపై ప్రత్యేక ద్రుష్టి సరించాలని. ప్రతి రోజు విద్యార్థులను ఐడికి రెగ్యులర్ గా వచ్చే విధంగా ఉపాధ్యాయులు చూడాలి. విద్యార్థులనుద్దేశించి మీకు ఇచ్చిన ఇంటిపని ఇంటివద్ద చక్కగా వ్రాస్తూ చదువుకోవాలని, గొప్పవాళు ్ మంచి ప్రయోజకులు కావాలని సూచించాడు. విద్యార్థుల కు నాణ్యమైన మేద్దే మిల్ నాణ్యతతో కుడింది అందించాలని, పరిశు భ్రత పాటించాలని, వర్షా కాలంలో తగు జరగ్రత్తలు తీసుకోవాలని తేనియజేశాడు.

## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర, డి.పి.ఓ పార్థసారథి, కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి



**నాగర్ కర్నూల్: అక్టోబర్ 07ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సంస్కృత సాహిత్యంలో ఆదికవి, రామాయణ మహాకావ్యం రచించిన వాల్మీకి మహర్షి స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నిలవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, సీఐ కనకయ్య, డీసీఆర్‌బి సీఐ ఉపేందర్ రావు, సీసీఎస్ సీఐ శంకర్, ఎస్పీ సీసీ బాలరాజు, ఏవో కృష్ణయ్యతో పాటు సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ మాసం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పోషణ మాసం (పోషన్ మాహ) అనేది పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లుల పోషకాహార స్థితిని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం చేపట్టిన పోషన్ అభియాన్ కింద నిర్వహించే ఒక నెల రోజుల అవగాహన కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహార లోపాలను తగ్గించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం, మరియు సమాజంలో పోషకాహారంపై అవగాహన పెంచడం జరుగుతుంది. ఈ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం కలెక్టరేట్ ఐడిఓసి మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోషణ మాసం పోస్టర్ ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, డిఎం అండ్ హెచ్ ఓ పద్మజ గారు , డిపిఓ గారు మరియు డిడబ్ల్యూఓ సిబ్బంది



పాల్గొనడం జరిగింది . ఈ పోషణ మాసం సంబరాలు 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు జరుగుతాయని జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం ఒక ప్రకటనలో తెలిపారు.

# పి.హెచ్.సిలలో సాధారణ ప్రసవాలు పెంచాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అడ్డాకుల పి.హెచ్.సి లో సాధారణ ప్రసవాలు పెంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అడ్డాకుల మండలం లో పర్యటించి పి.హెచ్.సి, తహశీల్దార్ కార్యాలయం లను తనిఖీ చేశారు. ఎం.పి.డి.ఓ కార్యాలయం లో జడ్.పి.టి.సి., ఎం .పి.టి.సి, గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. తొలుత పి.హెచ్.సి.లో ప్రతి నెల మొదటి మంగళవారం ఆశా కార్యకర్తల తో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించాలని,వారికి క్రమం తప్పకుండా సక్రమంగా పరీక్షలు నిర్వహించి అనీమియా లోపం ఉన్న వారికి ప్రత్యేక చికిత్స అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ గురించి కలెక్టర్ సమీక్షించగా, సీజన్ లో ఒక డెంగ్యూ కేసు వచ్చిందని వైద్య సిబ్బంది వివరించారు. బి.పి., షుగర్, సికిల్ సెల్, క్యాన్సర్ తదితర వ్యాధులకు మందుల గురించి కలెక్టర్ అడుగగా మందులు స్టాక్ సరిపడా ఉందని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కు తెలిపారు. పి.హెచ్.సి. భవనంను పరిశీలించారు. పి.హెచ్.సి కి ఎక్కువగా ఎటువంటి కేసులు వస్తున్నాయి అని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో లేబర్ రూమ్, ల్యాబ్ ను సందర్శించారు వార్డ్ లలో కలియ తిరిగి బెడ్ ల పై బెడ్ షీట్స్ లేకపోవడం గమనించి వెంటనే వేయాలని సూచించారు. టాయిలెట్ ల నుండి దుర్వాసన రాకుండా పరిశుభ్రం గా ఉంచాలని సూచించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి



తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు మెడికల్ ఆఫీసర్ డా.ఎం.హుస్సేన్,తదితరులు ఉన్నారు. ఎం.పి.డి. ఓ కార్యాలయం లో ఎన్నికల సన్నద్ధత సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.పి.డి. ఓ కార్యాలయం లో మండల ప్రత్యేక అధికారి, ఎం.పి.డి. ఓ, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి కనీస సౌకర్యాలు లేకుంటే వెంటనే కల్పించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు.పెండింగ్ దరఖాస్తుల త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ తో పాటు మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, తహశీల్దార్ శేఖర్, ఎం.పి.డి.ఓ. సద్గుణ తదితరులు పాల్గొన్నారు.


# మాగనూర్ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక.

**మాగనూర్, అక్టోబర్ 07(ప్రజా జ్యోత** మాగనూర్ మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం మండల కేంద్రంలో మంగళవారం జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా రాజు (సాక్షి), నూతన అధ్యక్షుడిగా.. దండు రాము (నమస్తే తెలంగాణ) , ప్రధాన కార్యదర్శి గా..పి. సురేష్ (ఆంధ్రప్రభ) , కార్యదర్శిగా శివ (దిశ) ఉపాధ్యక్షులుగా..1, నగరం రాజు(ప్రజాపక్షం), 2, గొల్ల నరేష్ (నవ తెలంగాణ), కోశాధికారిగా శ్రీనివాస్(ప్రజాజ్యోతి), సలహాదారుడుగా చంద్రశేఖర్ గౌడ్( మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా ప్రహ్లాద్ రెడ్డి, నాగేష్, రమేష్ గౌడ్, కథలప్ప, ఆంజనేయులు, అశోక్ , భాస్కర్ తో పాటు తదితరులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎన్నికైన రాముని జర్నలిస్టులు



ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల ప్రగతి కోసం తనవంతు కృషి చేస్తానని అధ్యక్షుడు మాటిచ్చారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠినమైన చర్యలు తప్పవు.



ఎస్సై కే. రాణి

**పెపనగండ్ల** ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని గోపాల్ దిన్నే గ్రామానికి చెందిన బోరెల్లి శ్రీనివాసులు కొడుకు బోరెల్లి పవన్ వయస్సు 14 సంవత్సరాలు ట్రాక్టర్ నడుపుతూ కనిపించగా మైనర్ డ్రైవింగ్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐకే రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలందరికీ తెలియజేయడమేమనగా మైనర్ డ్రైవింగ్ అనేది నేరం.18 సంవత్సరాల వయసు కంటే తక్కువ ఉన్న పిల్లలు డ్రైవింగ్ చేసి దొరికితే వారిపైన కేసు నమోదు చేయడం జరిగిందని వారు అన్నారు. కావున తల్లిదండ్రులు ఎవరు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించడం జరిగింది.

## ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తిచేసి త్వరితగతిన కేటాయించేలా చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తిచేసి త్వరితగతిన కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్నగుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు కేటాయించే స్థలాలను అన్ని రకాల పనులను వేగవంతంగా పూర్తి చేసి నవంబర్ చివరి వరకు నిర్వాసితులకు ప్లాట్లను కేటాయించే విధంగా పనులన్నింటినీ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, విద్యుత్, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయం

-అదనపు కలెక్టర్లు దేవ సహాయం,అమరేందర్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 07 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు మండలాల ప్రాంతాలకు చెందిన 8 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచి క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక కావడం అభినందనీయమని అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవసహాయంలు అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం అదనపు కలెక్టర్ దేవ సహాయం చాంబర్ లో జిల్లా నుంచి క్రీడా పాఠశాలకు ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసాపత్రాలు, అదనపు కలెక్టర్లు శాలువలతో సన్మానించారు. ఈసందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులనద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చదువతో పాటు క్రీడలలో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది, రాష్ట్ర స్థాయిలో రాణించేలా శిక్షణలు ఇచ్చి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు అమలు చేస్తున్నామని, జిల్లా నుంచి క్రీడా 08 మంది క్రీడా పాఠశాలలకు ఆరు బాలురు ,ఇద్దరు బాలికలు రాష్ట్రంలో గల తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలైన హాకీంపేటలోని క్రీడల పాఠశాలలో బోజగని



ప్రణీత్, పూజారి అరుణ్, సింగగల్ల వైష్ణవి, చిక్కోడ్ర ఓంకార్, రథ్లావత్ మనోజ్ రాథోడ్, మాండ్ల జ్ఞానేశ్వర్, కరీంనగర్ రీజినల్ కద్దం జాన్వి మెహ్రా, అదిలాబాద్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ నుండి రథ్లావత్ విగేంధర్ నాయక్, 4వ తరగతిలో ప్రవేశాలకు ఎంపికైన వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ సీతారాం నాయక్, డిప్యూటీ సీ. ఈ.ఓ గోపాల్ నాయక్, కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థు పాల్గొన్నారు.

# సంపూర్ణ రామాయణం రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.

అంగరంగ వైభోగంగా

ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**కొల్లాపూర్ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి.** వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం దగ్గర వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను పెద్ద ఎత్తున తెలిపి గ్రామ ప్రజలకు వాల్మీకి జయంతి సందర్భంగా అన్న భోజనాలు నిర్వహించారు.మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి జీవితం నిదర్శనమని , వాల్మీకి కూడా దొంగ ఆంటీ దొంగ మారి సంపూర్ణ రామాయణాన్ని రచించారు. మనిషి అనుకుంటే సాధించి లేనిది ఏది లేదు ఎందుకంటే మనము పుట్టుకతో మంచోళ్ళు చెడ్డోళ్ళు అని ఎక్కడ సృష్టి రాయలేదు కాబట్టి కాలం కొద్ది పరిస్థితులు మారుతాయి మనసుల జీవితం కూడా మారుతాయి.మనిషి ఎలా జీవించాలో చెప్పిన మహా కావ్యం.మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన దివ్య చరిత్ర.సంపూర్ణరామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి



వేళ.ఆ మహనీయుడిని స్మరించుకుందామన్నారు. గ్రామంలో వాల్మీకి యువకులు పెద్దలు ప్రతి ఒక్కరు రచించిన రామాయణం సూత్రాలు పాటించాలని సంపూర్ణ రామాయణాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి మనిషి జీవించాలని వాల్మీకి మహర్షిని వేడుకున్నారు. కార్యక్రమంలో. వాల్మీకి సంఘం సభ్యులు గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన శ్రీపురం గ్రామ విద్యార్థి నరేష్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 07 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన యాదయ్య, దేవమ్మ దంపతుల కుమారుడు నరేష్ నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ, వాటన్నింటినీ దాటుకుంటూ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసి,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేసి,హైదరాబాద్ సెంట్రల్ విశ్వవిద్యాలయం వరకు తనవిద్యను కొనసాగించాడు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు సాహిత్యం లో పీజీ 9.71 తో పూర్తి చేసి ప్రాచీన తెలుగు సాహిత్య విభాగంలో గోల్డ్ మెడల్ అందు కున్నాడు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,డాక్టర్ కృష్ణ ఎల్లా (భారత్ బయోటెక్



ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్)వైస్ ఛాన్సలర్ బిజె రావు మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ విజయానికి గాను శ్రీపూర్ గ్రామ పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు హర్షం వ్యక్తం పేరు ప్రతిష్టలను పైకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 8న పట్టణంలో నీటి సరఫరా నిలిపివేత

ముస్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మున్సిపాలిటీ పరిధిలోని షాషాబ్ గుట్ట దగ్గర మలబార్ గోల్డ్ షాప్ ఎదురుగా 500 ఎం ఎం పైప్ లైస్ లీకేజీ, రాం రెడ్డి గూడెం దగ్గర 945 పైప్ లైన్ లికేజి మరమ్మత్తుల పనులు చేపడుతున్న నేపథ్యంలో మంచి నీటి సరఫరాకు అంత్య రాయం జరుగుతుందని మహబూబ్ నగర్ నగరపాలక కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తిరిగి 9వ తేదీ మద్యాహ్నం నుండి నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని. ఈ అసౌకర్యానికి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

## వి కేర్ కంపెనీ పై ఐటి దాడులు

-మీడియాను అనుమతించని పోలీసులు

-వి కేర్ యజమాన్యుల ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 07:** 44వ హైవే జాతీయ రహదారి ప్రక్కన ఉన్న వికేర్ సీడ్స్ వ్యవసాయ ప్రైవేట్ ప్రాసెసింగ్ కేంద్రంలో ఐటీ దాడులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండలంలో ఉన్నటువంటి 44వ జాతీయ రహదారి కి సమీపంలో ఉన్న వి కేర్ సీడ్స్ కంపెనీలో మంగళవారం ఐటీ దాడులు రాష్ట్రంలోని పప్పు దినుసులు, హెూల్సేల్, వ్యాపారుల ఇళ్లల్లో ఐటీ దాడుల నేపథ్యంలో వి.కేర్ సీడ్స్ కంపెనీలో పప్పు దినుసులపై పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగినట్లుగా ఐటీ అధికారులు సోదాలు మీడియాను అనుమతించని పోలీసులు సంస్థ యజమానులు సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఐటీ శాఖ అధికారులు అక్కడ ఏం జరిగిందో పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మసీదును టార్గెట్ చేసిన దొంగలు

-మసీదులను లక్ష్యంగా చేసుకున్న దొంగలు

బెక్కెం, నేల బిల్కులో దొంగతనం



**చిన్నంబావి, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం, నేల బిల్కు గ్రామంలో దొంగలు మసీదులను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగిస్తున్నారు. తాజాగా నేల బిల్కు మసీద్ వద్ద దొంగతనం జరిగిన సంఘటన స్థానికులను కలవరపరిచింది.గుర్తు తెలియని వ్యక్తులు పీర్ల గొడుగులను మసీద్ గదిలో తాళం పగులగొట్టి పెట్టెలో ఉంచిన ఆభరణాలను సుమారు 16 కిలోల వెండిను ఎత్తుకెళ్లారు. ఈ దొంగతనంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కృష్ణ, ఎస్సై జగన్ మోహన్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దొంగలను పట్టుకునేందుకు పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు ప్రారంభించారు.అంతే కాకుండా, నేరస్థులను గుర్తించేందుకు డాగ్ స్క్వాడ్‌ను వినియోగించి, వేలిముద్రలు సేకరించి ఫోరెన్సిక్ షూటింగ్ నిర్వహించారు. పోలీసులు గ్రామస్థులను అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మసీదులను టార్గెట్ చేస్తున్న దొంగలు వరుస దొంగతనాలతో భయాందోళనకు గురవుతున్నమన్నారు గ్రామస్తులు .పోలీసులు నేరస్థులను త్వరగా పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

# వాల్మీకి చరిత్ర చిరస్మరణీయం

-భూమి ఉన్నంతవరకు రామాయణం
-వాల్మీకి చరిత్ర ఉంటుందని
-మానవాళికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని
అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి
-అదనపు కలెక్టర్ పి.అమరేందర్





నాగర్ కర్నూల్ : అక్టోబర్ 07(ప్రజా జ్యోతి వాల్మీకి చరిత్ర చిరస్మరణీయమని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ మాట్లాడుతూ వాల్మీకి చరిత్ర,రామాయణం ఈ ప్రపంచం ఉన్నంత వరకు చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. మానవాళికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి హిందూ ధర్మానికి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని,రామాయణంతో సమాజానికి అనేక విలువలను అందించారని, ఇతిహాసాల్లో మొట్ట మొదటిది రామాయణమని అన్నారు. మహనీయుల జీవితాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదగిరి,డీఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్ నాయక్, జిల్లా సర్వేయర్ నాగేందర్, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి శ్రీరాములు, బీసీ సంక్షేమాధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, వాల్మీకి సంఘం నాయకులు ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.


# హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి





-ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు... -ప్రశ్నిద్దాం బాకీ వసూలు చేద్దాం...-మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి..స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి.. -అత్యధిక స్థానాలను గెలిచి కెసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలి -బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గ్రామాలలో వివరించాలి-మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామంలోని ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి బీఆర్ఎస్ నాయకులు గోవిందు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా కేసీఆర్ ను ఊడగొట్టి తప్పు చేశామని బాధ పడుతున్నారని వాపోయారు చిన్నంబావి మండలంలో జడ్పిటిసి. ఎంపిటిసిలు సర్పంచ్ ల స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు ఆ దిశగా నాయకులు కార్యకర్తలు కృషిచేసి విజయం దిశగా ముందుకు సాగాలన్నారు పార్టీ తరపున గ్రామాలలో ఆశావహులు ఎక్కువగా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. రిజర్వేషన్ తమకు అనుకూలంగా రాలేదని నిరుత్సాహపడవద్దని.. వచ్చిన వారి కోసం కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా మోసం చేసి ఇప్పుడు ఏ మోహ%శ% పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎదేవా చేశారు 22 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సినవి బాకీకి సంబంధించిన కార్డులను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చూపుతూ కార్యకర్తలు ఈ కార్డులను బ్రహ్మాస్త్రవంగా వాడాలని సూచించారు మహిళలకు రూ " 2500 హామీ. వృద్ధులకు రూ " 4000 పింఛన్. దివ్యాంగులను రూ " 6 వేల పింఛన్. కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ కు తులం బంగారం. రైతు భరోసా సాయం నిరుద్యోగ భృతి రెండు లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు స్కూటీ విద్యా భరోసా కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బాకీ ఉందని తెలిపారు అన్ని స్థానాలలో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలిచి మాజీ సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ గోవిందు శ్రీధర్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మీ కురుమయ్య మాజీ చిన్నంబావి మండల అధ్యక్షుడు గజ్జల ఈదన్న యాదవ్, వడ్డేమాన్ రామకృష్ణ రాజేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,జయ గౌడు, తిరుపతయ్య, లక్ష్మీ పల్లి మద్దిలేటి, మాజీ ఎంపీపీ చెల్లపాడు తిరుపతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మండల నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పారా మెడికల్ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



మహబూబ్ నగర్ అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) 2025-26 విద్యాసంవత్సరానికి గాను పారామెడికల్ కోర్సులలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ రమేష్ మంగళవారం ఒక ప్రకటనల కోరారు. ఈ కోర్సులు రెండు సంవత్సరాల కాలవ్యవధితో పాటు ప్రభుత్వవైద్యకళా శాల, మహబూబ్ నగర్ లో మాత్రమే ఇంగ్లీష్ మీడియం భోధనతో ఉంటాయని నిర్దేశిత దరఖాస్తుఫారం, అర్హతప్రమాణాలు, కోర్సుల వివరాలు వెబ్సైట్ ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను 8 నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తు ఫారమ్ లు అక్టోబర్ 28 స్వీకరించబడతాయని తెలిపారు. కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి అభ్యర్థుల ఎంపిక నవంబర్ 10 జరుగుతాయి. తరగతులు నవంబర్ 20 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. అభ్యర్థులు ఈ కళాశాలలో తేదీ: 28 సాయంత్రం 4:00 గంటలలోపు అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల తో పాటు పూర్తి చేసిన దరఖాస్తు ఫారమ్ తో పాటు రిజిస్ట్రేషన్ రుసుము రూ.100 తో సమర్పించాలని తెలిపారు.

## రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ : అక్టోబర్ 07 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో ఆశ్వయుజ మాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు 8 మంది దంపతులతో సామూహికంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ వ్రతాలు చేయడంతో భక్తులకు కోరిన కోరికలు,దారిద్ర్యం తొలగి,అష్ట ఐశ్వర్యాలు సిరి సంపదలు సిద్ధస్తాయని ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అన్నారు. ప్రతి నెల పౌర్ణమి రోజున వ్రతాలు నిర్వహిస్తున్నామని అన్నారు .భగవంతుని అనుగ్రహం సూక్ష్మ మార్గం లో పొందుటకు, దోష నివారణకు తమకు తోచిన విధంగా తమ శక్త్యానుసారం, పూజలు, వ్రతాలు నిర్వహించడంతో భగవంతుని ప్రసన్నం చేసుకొని ఆపదలు తొలగి, కోరికలు నెరవేర్చేలా స్వామి అనుగ్రహిస్తాడని అన్నారు.అనంతరం ఆలయం ఆవరణలోని శివాలయంలో పరమశివుడిని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అన్నప్రసాద కమిటీ వారు సామూహికంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. నిత్య విష్ణుసహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు,భక్తులు స్వామిని కీర్తిస్తూ కీర్తనలు భజనలు చేశారు. భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే ఏర్పాటు చేసిన సామూహిక భోజనాలలో 325 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ సభ్యులు కందడై జయలక్ష్మి, కందడై శ్రీనివాస చార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, టి. మల్లేష్, నందకిశోర్, రమాదేవి, రత్నమాల, శారద, నారాయణ, శివ, గొల్ల రాములు, పుల్లయ్య, బాలస్వామి, నరసింహా గౌడ్, చారి, సాయిభక్తులు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**చిన్నంబావి మండలం అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)** ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, సేవమార్గాలాని చాటిన, శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బీజేపీ స్టేట్ ఆఫీస్ లో నివాళులర్పించిన చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య గారు. గుజ్జుల విష్ణు, మరాఠీ విజయ్, స్వామి గారు. వార్త రూపంలో రాయండి చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య గారు ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహర్షి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, సేవమార్గాలను చాటిన మహర్షిగా ఆయన జీవితాన్ని స్మరించుకుంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల విష్ణు, మరాఠీ విజయ్, స్వామి గారు తదితరులు పాల్గొని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన ఆరాధనలో పాల్గొన్నారు. బీజేపీ నాయకులు వాల్మీకి జయంతిని ఆధ్యాత్మికత, సదాచారం, సమానత సందేశాల ప్రబోధ దినంగా జరపాలని పిలుపునిచ్చారు.

## అనుమానంతో భార్య హత్య

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో భార్య సునీతను భర్త గోపి కత్తితో నరికి చంపాడు. వీరికి 17 సంవత్సరాల క్రితం పెళ్లి అయ్యింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, 9వ తరగతి చదువుతున్న ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. మద్యానికి బానిసైన భర్త, సునీతపై అనుమానంతో తరచూ గొడవ పడేవాడు. సోమవారం ఉదయం భార్యను బైక్‌పై ఎక్కించుకుని పత్తి చేనుకు వెళ్ళాడు. పొలంలో కంప నరకాలని తన వెంట కత్తి కూడా తీసుకు వెళ్ళాడు. ఇద్దరూ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవారు. అయితే గోపికి తన భార్యపై అక్రమ సంబంధం ఉందనే అనుమానం కలిగి తరచూ గొడవపడేవాడు. తనతో తీసుకెళ్లిన కోటకత్తితో సునీతను నరికి హత్య చేశాడు. భార్యను కత్తితో నరికి అక్కడే పత్తి చేనులో పడేశాడు. సాయంత్రం అయినా తల్లిదండ్రులు ఇంటికి రాకపోవడంతో కుమార్తెలు బంధువులతో కలిసి చుట్టుపక్కల ఆరా తీశారు. వర్షం వచ్చిన నేపథ్యంలో పిడుగు పడి ఏమైనా జరిగిందేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. తర్వాత కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా రక్తపు మడుగులో సునీత మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. విషయం తెలిసిన వెంటనే జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ రవి సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. నిందితుడు గోపి పరారీలో ఉన్నాడు. అనుమానం పెనుభూతం అయ్యి.. మాటల్లో దింపి పొలానికి తీసుకువెళ్ళి అతి కిరాతకంగా నరికి హత్య చేసాడు. అదే పత్తి చేనులో పడేసి పరారయ్యాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా.. నేడు ఉదయం భర్త గోపి కూడా పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సునీత మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. కుమార్తె లు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## దళిత మంత్రి "అడ్లూరి"పై మంత్రి "పొన్నం"వ్యాఖ్యలు తగవు

### బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్

**జగిత్యాల :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, దళిత నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తగవని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ అన్నారు. మంగళవారం సుభాష్,ఇతర నాయకులు సంయుక్త ప్రకటనలో కోరారు. హైదరాబాద్ లోని ఒక కార్యక్రమానికి మంత్రులు ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి లు ముందుగా చేరుకుని సహచర మంత్రి, ధర్మపురి నియోజకవర్గం ప్రజా నాయకులు లక్ష్మణ్ కుమార్ ఇంకా రాలేదని ఆయన పట్ల మంత్రి ప్రభాకర్ ఏవైతే వ్యాఖ్యలు చేశారో వాటిని వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే పక్కనే ఉన్న మంత్రి వివేక్ మంత్రి ప్రభాకర్ మాటలను అడ్డుకోకపోవడం బాధాకరమన్నారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ అందరిని కలుపుకుపోతు ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధితో పాటు సంక్షేమానికి పాటుపడుతూనే, ముఖ్యమంత్రి తనకు కేటాయించిన శాఖల పట్ల అధికారులతో సమీక్షిస్తూ నిరంతరం పనిచేస్తున్నారని సుభాష్ పేర్కొన్నారు. మంత్రివర్గ సభ్యులందరు కలిసికట్టుగా ఉండి ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతూ, ప్రతిపక్షాలకు దీటుగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజా గౌడ్

**జగిత్యాల :** జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంటు యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని వీటిని ఏదైనా యాజమాన్యం అతిక్రమించి నట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజా గౌడ్ హెచ్చరించారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్, వైద్య సిబ్బంది తోకలసి నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంటు యాక్ట్ ప్రకారం నిబంధనలు పాటించాలని వీటిని ఏదైనా యాజమాన్యం అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని, ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై తగిన శ్రద్ధ వహించాలని, వెంకటరమణ బయో మెడికల్ వేస్ట్ ఇన్సినరేషన్తో టైయాప్ కావాలని తెలిపారు.


## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీ జయంతి వేడుకలు

**జగిత్యాల :** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అదికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు నీతి, ధర్మం, కర్తవ్యబోధలను తెలియజేసే అమృత గ్రంథమని వారి బోధనలు సమాజంలో సత్యం,న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని మహర్షి వాల్మీకి బోధనలను ఆచరణలో పెట్టి సత్యం, నీతి మార్గంలో నడవలని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనమీ ఆయనకు ఇచ్చే ఘన నివాళులని ఈ సందర్భంగా స్మరించుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ వెంకటం ్మణ,సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ,ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ,అరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్ ,శ్రీధర్,ఆర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు,ఆర్ ఎస్సైలు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి గౌరవ %ూాజ% చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను %+ఎవీజ% ఇంజనీరింగ్ విభాగం, విద్యుత్ విభాగం, అర్బన్ బయో డైవర్సిటీ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన

## చిన్నంబావి మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**చిన్నంబావి మండల అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామాయణ గ్రంధకర్తగా, వాల్మీకి బోయల కులదైవంగా ఆరాధించబడే మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా, మండల కేంద్రంలోని వాల్మీకి గుడి వద్ద విశేషమైన వేడుకలు జరిగాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వాల్మీకి బోయలు పెద్ద ఎత్తున హాజరై, జయంతి వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం జరిగిన సభలో బోయ హుస్సేన్ నాయుడు మాట్లాడుతూ, "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి, వాల్మీకి సమాజం చిరకాలంగా ఎదురుచూస్తున్న ఎస్టీ హెూదా డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలని" విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు సత్యనారాయణ, గంగారి శ్రీనివాసులు, జానకి రాముడు, నిరంజన్ నాయుడు, జగదీష్ నాయుడు, రాజేష్ నాయుడు, చందు నాయుడు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం అంతటా వాల్మీకి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడినాయి.

## శ్రీశైలం జలాశయానికి రికార్డు స్థాయిలో వరద



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 07** ప్రజా జ్యోతి ఈ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టు జలాశయానికి రికార్డు స్థాయిలో వరద వచ్చి చేరుతుంది. జూన్ నుంచి ఇప్పటివరకు 2,105 టీఎంసీల ఇన్ ఫ్లో వచ్చింది. మరో 100 టిఎంసిలు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. 1994, 2022 లో 2,039 పిఎంసిల చొప్పున వరద చేరిందని, ప్రస్తుతం ప్రాజెక్టుకు 1.56 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుండగా 2 గేట్లను ఎత్తేయడంతో 1.22 లక్షల క్యూసెక్కుల ఔట్ ఫ్లో కొనసాగుతోందని ప్రస్తుతం నేటి నిల్వ 215.8 టిఎంసి లుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న కోర్టులో ఊరట

**హైదరాబాద్ :** ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన పార్టీ గుర్తింపు, గుర్తుకు సంబంధించిన అభ్యర్థనను పరిశీలించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న మల్లన్నకు ఊరట లభించినట్ల యింది. ఇటీవల తాను స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీకి గుర్తింపునిచ్చి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గుర్తును కేటాయించాలని కోరుతూ తీన్మార్ మల్లన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న